క్లుప్తంగా

విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

గూడూరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని పోల వరం ప్రాథమికోన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ పిచ్చుక భోగ బసవలింగేశ్వరరావు అన్నారు. 1984–85 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పాఠశాలలో ఏడో తరగతి ఫలితా లలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు ముప్పల హేమనాగమారుతి (533 మార్కులు), యర్రా జాహ్నవి (477 మార్కు లు)లకు సైకిళ్లు అందజేశారు. ఆయన మాట్లా డుతూ దేశ, విదేశాల్లో స్థిరపడిన పూర్వవిద్యా ర్థులు కారుపర్తి మధుసూదనరావు, కటకం జాన కీరామ్ పాఠశాలలో విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా పాఠ శాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు, డివైజర్లను సమకూర్చారు. కారుపర్తి సుబ్బారావు, కటకం సుబ్బయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్క తొలగింపు



గూడూరు: రామానుజ వత్తర్లపల్లి ఆయకట్టుకు సాగునీరు అందించే పంటకాలువలో గుర్రపు డెక్క తొలగింపు పనులను బుధవారం రైతులు స్వచ్ఛందంగా చేపట్టారు. గ్రామానికి సాగునీరు అందించే నీసింగరాయకోడు చానల్ పరిధిలో దాదాపు 500 ఎకరాల ఆయకట్టు ఉంది. కాలువలో గుర్రపుడెక్క, నాచు దట్టంగా పెరిగి సాగునీరు అందడం లేదు. ఈ నేపథ్యంలో సర్పం చి రాజులపాటి రేణుకమ్మ ఆధ్వర్యంలో 35 మం ది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గుర్ర పుడెక్క తొలగింపు పనులు ప్రారంభించారు. మొదటి రోజు రెండు కిలోమీటర్ల మేర కాలువ బాగు చేసినట్లు సర్పంచి తెలిపారు.

జీజీహెచ్‌లో విజయవంతంగా తుంటిమార్పిడి శస్త్రచికిత్స



మచిలీపట్నంటౌన్: స్థానిక జిల్లా సర్వజన ఆస్పత్రి ఎముకల విభాగంలో ఇటీవల అరుదైన శస్త్రచికిత్స చేశారు. మచిలీపట్నం మండలం పెదపట్నానికి చెందిన కె. సుధాకర్‌కు మూడు వారాల కిందట ఆస్పత్రి వైద్యవిభాగాధిపతి అసోసియేట్ ప్రొఫెసర్ బి. శ్రీనివాసరావు బృందం తుంటి మార్పిడి శస్త్ర చికిత్స చేశారు. ఈ శస్త్రచికిత్స విజయవంత మైంది. సుధాకర్ బుధవారం వాకర్ సాయం తో నడిచాడు. తుంటి సంబంధిత వ్యాధితో సుధాకర్ ఏడాది కాలంగా ఇబ్బంది పడుతు న్నాడు. ప్రభుత్వాస్పత్రికి వచ్చి వైద్యుడు శ్రీని వాసరావుకు చూపించగా వైద్య పరీక్షలు నిర్వ హించి ఆరోగ్యశ్రీ లో శస్త్రచికిత్స చేస్తామని సుధాకర్‌కు తెలిపారు. దీనికి సుధాకర్ అంగీక రించడంతో తుంటి మార్పిడి శస్త్రచికిత్స చేశారు. తుంటి ఎముకలకు రక్తప్రసరణ తగ్గ డంతో విపరీతమైన నొప్పి వస్తోందని, అందు వల్ల శస్త్రచికిత్సను చేశామని వైద్యులు శ్రీనివా సరావు 'సాక్షి'కి తెలిపారు. సర్జరీ చేసిన వైద్యుడు బి. శ్రీనివాసరావుతో పాటు అసిస్టెం ట్ ప్రొఫెసర్ టి. హరీష్, వైద్య బృందాన్ని ఆస్పత్రి సూపరింటెండెంట్ రమేష్ కుమార్ అభినందించారు.

సంక్షేమ పథకాలతో పేదరిక నిర్మూలన



మచిలీపట్నంటౌన్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో పేదరిక నిర్మూలన జరుగుతోందని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్ చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. 3వ డివిజన్‌లో బుధవారం కార్పొరేటర్, డెప్యూటీ మేయర్ శీలం భారతితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. వారికి అందిన సంక్షేమ పథకాల వివ రాలతో ముద్రించిన బుక్‌లెట్లను అందజేశారు. పేర్ని కిట్టు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి పలు పథకాలను అమలు చేస్తూ వారు ఆర్థికం గా, సామాజికంగా అభివృద్ధి సాధించేందుకు కృ షి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదలను విద్యావం తులను చేసేందుకు, ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకున్నారని వివరించారు. మాజీ కౌన్సిలర్లు శీలం బాబ్జీ, చిటికిన నాగేశ్వరరావు, కో–ఆప్షన్ సభ్యుడు బేత పూడి రవి, పలువురు కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

కరకట్టపై వాహనాల తనిఖీ

తోట్లవల్లూరు: కృష్ణా కరకట్టపై పోలీసులు బుధ వారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. తోట్లవల్లూరు వద్ద ఎస్‌ఐ జి.రమేష్ ఆధ్వర్యం లో తనిఖీలు చేశారు. విద్యుత్ ఉద్యోగులు చలో విజయవాడకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా తనిఖీలు నిర్వ హిస్తున్నట్లు ఎస్‌ఐ రమేష్ తెలిపారు.

వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు

- ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు
- కోడూరు పీహెచ్‌సీలో 24 గంటల వైద్యసేవలు ప్రారంభం



ఆస్పత్రిని ప్రారంభించి రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

కోడూరు: ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల పాటు ప్రజలకు వైద్య సేవలందించేం దుకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఈ సేవలను రమేష్‌బాబు గురువారం ప్రారంభిం చారు. గ్రామ స్వరాజ్యాన్ని ప్రజలకు పూర్తిస్థాయిలో అందించాలనే సంకల్పంతో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని రమేష్‌బాబు తెలిపారు. గ్రామస్థాయిలో వైద్యసేవలందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్ర మానికి రూపకల్పన చేయడంతో పాటు వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రజలు పీహెచ్‌సీల వద్ద పడిగాపులు పడకుండా ఇంటి వద్దకే వైద్యులు వచ్చి సేవలందిస్తున్నారని, ఇలాంటి మహత్తర కార్యక్రమాన్ని దేశంలో అమలు చేస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని రమేష్‌బాబు తెలిపారు.

తగ్గిన పాముకాటు కేసులు..

ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుందంటే దివిసీమ రైతులు పాముకాటులకు హడలిపోయేవారని, కాని రెండేళ్ల నుంచి ఈ ప్రాంతంలో పాముకాటు కేసులు గణనీయంగా తగ్గాయని రమేష్‌బాబు తెలిపారు. పాముకాట్లపై అధికారులు గ్రామాల్లో రైతులకు అవ గాహన కల్పించడంతో పాటు వైద్యశాలల్లో పాము కాట్లకు తక్షణ వైద్యం అందిస్తున్నారన్నారు. రైతులు మూఢ నమ్మకాలను వదిలి పాముకాటుకు గురైతే వెంటనే దగ్గరలోని పీహెచ్‌సీకి వెళ్లి యాంటీస్నేక్ వీనం ఇంజక్షన్‌ను చేయించుకోవాలని సూచించారు. రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసిం హారావు, వైద్యాధికారి మౌనిక, జెడ్పీటీసీ యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి, మండల కన్వీనర్ పరిశె మాధవ రావు, సర్పంచి వెన్నా షైనీ, రైతు విభాగం జిల్లా కార్యదర్శి కొండవీటి వీరవెంకటనారాయణరావు, కేడీసీసీబీ మాజీ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు, ఎంపీటీసీలు బడే గంగాధరరావు, తిమ్మన నాంచా రయ్య, ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్నా ప్రసాద్, ఏఎన్‌ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కోడూరు పీహెచ్‌సీకి పూర్వ వైభవం..

కోడూరు మండలంలోని 13 పంచాయతీల పరిధిలో సుమారు 50 వేల జనాభా ఉన్నారు. వీరం దరికీ కోడూరు, మందపాకల గ్రామాల్లో రెండు పీహెచ్‌సీలు ఉన్నాయి. కోడూరు పీహెచ్‌సీని 24 గం టల ఆస్పత్రిగా, మందపాకల పీహెచ్‌సీని పగ టిపూట మాత్రమే పని చేసేలా నిర్మించారు. అయితే కోడూరు పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉందంటూ గత టీడీపీ ప్రభుత్వం 2015లో ఈ పీహెచ్‌సీకి ఉన్న 24 గంటల హోదాను రద్దు చేసి, పగటిపూట మాత్రమే పని చేసేలా ఉత్తర్వులనిచ్చిం ది. ఈ సాకుతో ఆస్పత్రిలోని వైద్యులు, సిబ్బంది సంఖ్యను కూడా తగ్గించింది. దీనిపై అప్పట్లో వైఎస్సార్ సీపీ నేతలతో పాటు ఇతర ప్రతిపక్షాల నేతలు ఆందోళన చేసినా కూడా టీడీపీ పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేశారు. మండలంలో 24 గంటల ఆస్పత్రి లేకపోవడంతో ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే రమేష్‌బాబు ప్రభుత్వ ఉన్నతాధికారులతో పాటు మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు.

రమేష్‌బాబు కృషితో మళ్లీ కోడూరు పీహెచ్‌సీకి పూర్వవైభవం లభించింది. మండల ప్రజలకు 24 గంటల పాటు వైద్యసేవలందించేందుకు ఆస్పత్రిలో అన్ని వసతులను సమకూర్చారు. ఇద్దరు వైద్యులతో పాటు ప్రసవాలను కూడా చేసేందుకు ఏర్పాటు చేశారు. ఎనిమిదేళ్ల తరువాత మళ్లీ కోడూరు పీహెచ్ సీలో 24 గంటల వైద్యసేవలకు ప్రభుత్వం ఆమోదం తెలపడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పూర్తిస్థాయిలో వైద్యసేవలు

గత టీడీపీ పాలకులు కోడూరు పీహెచ్‌సీకి ఉన్న 24 గంటల హోదాను రద్దు చేయడంతో మండల ప్రజలు పూర్తిస్థాయిలో వైద్యసేవలందక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో మళ్లీ కోడూరు పీహెచ్‌సీకి పూర్వవైభవం లభించిం ది. 24 గంటల పాటు పీహెచ్‌సీలో వైద్యసేవలను ప్రజలకు అందించనున్నారు. అత్యాధునిక పరికా లను ఏర్పాటు చేయడం హర్షణీయం.

– యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, జెడ్పీటీసీ, కోడూరు



ప్రసవాలు చేస్తాం

కోడూరు పీహెచ్‌సీలో 24 గంటల పాటు వైద్యసేవ లను అందించేందుకు ప్రభుత్వం నుంచి అనుమ తులు లభించాయి. ఇద్దరు వైద్యులతో పాటు అద నపు సిబ్బందిని కూడా నియమించారు. రాత్రి సమయంలో కూడా ప్రజలకు ఆస్పత్రిలో వైద్య సేవలను అందిస్తాం. ప్రసవాలను కూడా ఆస్పత్రిలో చేసేందుకు అవసరమైన అన్ని పరికరా లను ఏర్పాటు చేశాం.

– మౌనిక, వైద్యాధికారి, కోడూరు

పౌష్టికాహారం కిట్లు పంపిణీ

నాగాయితిప్ప(మోపిదేవి): వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద అందజేస్తున్న పౌష్టికాహారం కిట్లను బాలింతలు, గర్భిణులు సద్వినియోగం చేసుకో వాలని నాగాయితిప్ప సర్పంచ్ గరికిపాటి వెంకటే శ్వరరావు (బుల్లి) అన్నారు. నాగాయితిప్ప, పోచిగా నిలంక అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భి ణులకు బుధవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ గర్భి ణులు, బాలింతకు నెలకు సరిపడా టేక్ హోం రేషన్ కింద ఈ కిట్లను ప్రభుత్వం అందజేస్తున్నామని చెప్పారు. ఉప సర్పంచ్ తాతా గౌరమ్మ, సచి వాలయ ఉద్యోగులు మహేష్, గృహ సారథులు పాల్గొన్నారు.

పక్కా డ్రెయిన్ పనులు ప్రారంభం



మచిలీపట్నంటౌన్: 48వ డివిజన్ యాదవుల బజా రులో పక్కా డ్రెయిన్ నిర్మాణ పనులను మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ డెప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతితో కలిసి బుధవారం ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 18.82 లక్షలతో 360 మీటర్ల మేర ఈ పనులను చేపట్టారు. మాజీ డెప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, మాజీ కౌన్సిలర్ చిటికిన నాగే శ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

బుద్ధప్రసాద్ వల్లే దివిసీమ రైతులు నష్టపోయారు

ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింహాద్రి

కోడూరు: మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్ర సాద్ నాలుగేళ్ల నుంచి నియోజకవర్గంలో కనిపిం చకుండా ఎన్నికలకు ఏడాది ముందు హడావుడి చేస్తూ తనపై అభాండాలు మోపితే సహించేది లేదని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. బుద్ధప్రసాద్ వైఫల్యాలపై కరపత్రాలు వేయించి ఇంటింటికి పంపిణీ చేస్తామని హెచ్చరించారు. గురువారం కోడూరు పీహెచ్‌సీ వద్ద జరిగిన కార్యక్రమం అనంతరం సింహాద్రి మీడియాతో మాట్లాడారు. పులిగడ్డ అక్విడెక్ట్‌కు కేవలం రూ.4 లక్షలతో మాత్రమే మరమ్మతులు చేశామని, దీనిని కూడా బుద్ధప్రసాద్ చొరవతో పచ్చమీడియా వక్రీక రించి రాయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేయని పనులకు తాను బిల్లులు చేసుకు న్నానంటూ ఆరోపణలు చేశారని, దీనిపై తాను బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి డెల్టా ఆధునికీకరణకు రూ.165 కోట్లు కేటాయిస్తే, ఆ నిధులను దుర్వినియోగం చేసిన వ్యక్తి బుద్ధప్రసాద్ అని విమర్శించారు.

దివిసీమ రైతులు నష్టపోవడానికి కారణం బుద్ధప్రసాద్ అనాలోచిక పనులేనని, వచ్చిన నిధు లను సద్వినియోగం చేయకుండా అనవసరమైన ప్రాంతాల్లో వంతెనలు నిర్మించారని రమేష్‌బాబు ధ్వజమెత్తారు.

20 ఏళ్ల నుంచి దివిసీమ ప్రజలకు ఏమి చేశావు?

నియోజకవర్గ ప్రజలకు 20 ఏళ్ల నుంచి ఏమి చేశా వంటూ బుద్ధప్రసాద్‌ను రమేష్‌బాబు ప్రశ్నించారు. కవులు, సాంస్కృతిక కార్యక్రమాలు, విదేశీ పర్యటన లతో కాలక్షేపం చేయడమే తప్ప ప్రజలకు చేసిం దేమీ లేదని రమేష్‌బాబు విమర్శించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో 22ఏ నిషేధిత భూముల సమస్యను పరిష్కరించామని, ఎదురు మొండి వారధి నిర్మాణానికి కూడా టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఉల్లిపాలెం, రాజుకాలువ వద్ద తనకున్న చెరువులపై కూడా బుద్ధప్రసాద్ విమ ర్శలు చేశారని, ఆ చెరువులు తనకు 30 ఏళ్ల నుంచి ఉన్న విషయం అందరికీ తెలుసన్నారు. తాను, తన కుమారుడు వ్యాపారం చేసి సంపాదిస్తున్నామని, మరి బుద్ధప్రసాద్ ఏమి వ్యాపారాలు చేసి సంపాదిం చాడో చెప్పాలన్నారు.

బుద్ధప్రసాద్ ఇప్పటికైనా విమర్శలు మానుకోవాల ని, ఇదే తరహాలో ఉంటే బుద్ధప్రసాద్ చేసిన వైఫల్యాలపై కరపత్రాలు వేసి ప్రతి ఇంటికీ పంపిణీ చేస్తామని హెచ్చరించారు. పార్టీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, జెడ్పీ టీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీరవెంకట నారాయ ణరావు, ఎస్సీసెల్ కన్వీనర్ వెన్నా ప్రసాద్, ఎంపీ టీసీలు పాల్గొన్నారు.

తహసీల్దార్ మధుసూదనరావుకు అభినందన



పెడన తహసీల్దార్‌ను అభినందిస్తున్న నాయకులు



చల్లపల్లి తహసీల్దార్‌ను సత్కరిస్తున్న నాయకులు

పెడన: ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న తహసీ ల్దార్ పి. మధుసూదనరావును వైఎస్సార్ సీపీ పెడన నాయకులు బుధవారం అభినందించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మధుసూ దనరావును కలిసి సత్కరించి అభినందనలు తెలి పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీ నర్ బండారు మల్లి, వరుదు రామకృష్ణ, మహంకా ళరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లి: నిజాయతీకి మారుపేరుగా సమర్థవంత మైన అధికారిగా తహసీల్దార్ కె.గోపాలకృష్ణ విధులు నిర్వర్తిస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వేమూరి గోవర్ధనరావు అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా ఉత్తమ తహసీల్దార్ అవార్డు గ్రహీత గోపాల కృష్ణను, ఉత్తమ సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల కృష్ణమోహన్‌ను గోవర్ధనరావు ఆధ్వర్యంలో ఘనం గా సన్మానించారు. కార్యక్రమంలో పాగోలు ఎంపీ టీసీ మేకా సత్యనారాయణ ప్రసాద్, సర్పంచ్‌లు యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్, తోట శ్రీనివాస రావు, గొరిపర్తి సురేష్‌బాబు, డొక్కు నాగేశ్వరరావు, మంగళాపురం పీఏసీఎస్ చైర్మన్ పేరం నాగిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న

షేక్ సిలార్‌దాదా



బందరులో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెడన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు

కోనేరుసెంటర్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న అని వైఎస్సార్ సీపీ ముస్లిం మైనార్టీ జోనల్ ఇన్‌చార్జి షేక్ సిలార్‌దాదా అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, దివంగత మాజీ మంత్రి సర్దార్ గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమం బుధవారం నగరంలోని పార్టీ కార్యాల యంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వ హించారు. లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దాదా మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న పేదల పక్షాన అనేక పోరాటాలు చేసి పేదల పక్షపాతి అయ్యారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన త్యాగాలు, పోరా టాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. గౌతులచ్చన్న ఆశయాలు, ఆలోచనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు.

వైఎస్సార్ సీపీ బందరు నియోజకవర్గ కన్వీనర్ చిటికెన నాగేశ్వరరావు, మాజీ డెప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, కార్పొరేటర్లు జోగి చిరంజీవి, బేతపూడి రవి, నాయకుడు షేక్ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంటౌన్: స్వాతంత్ర్య సమరయోధుడు గౌతు లచ్చన్న సేవలు మరువరానివని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షుడు కుక్కల వీర వెంకట సత్యనారాయణ అన్నారు. గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమం నగరంలోని సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. సంఘం జిల్లా నాయకులు షేక్ మౌలా లి, కొల్లు సుబ్బు, టి. రాజ్యలక్ష్మి, ఎం. దేవిక, లతీపు న్నీసా, ఎన్. వాణి, కె. ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

పెడన: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పట్టణ కన్వీ నర్ బండారు మల్లి ఆధ్వర్యంలో లచ్చన్న చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. జేసీఎస్ ఇన్‌చార్జి మతీన్‌ఖాన్, రౌతుల ప్రసాద్, కోడూరు శ్రీను, ముత్యాల మురళి, కటకం నాగకుమార్, దావు శ్రీను, వీణం రాము పాల్గొన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో మున్సిపల్ కాంప్లెక్స్‌లోని లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గౌతు లచ్చన్న ఆశయ కమిటీ అధ్యక్షుడు బి. నాగరా జు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బండారు మల్లి, టీడీపీ పట్టణ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య, బీజేపీ నాయకులు కట్టా జ్యోతీశ్వ రరావు, సీపీఐ నాయకుడు కట్టా హేమ సుంద రరావు, సీపీఎం నాయకుడు నరసింహారావు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. మండలంలోని బల్లిపర్రు గ్రామంలోని లచ్చన్న విగ్రహానికి పూల మాలలు వేసి వైఎస్సార్ సీపీ నాయకులు నివాళుల ర్పించారు.

మాజీ ఎంపీపీ అచ్యుతరావు, వైఎస్సార్ సీపీ నాయ కులు గరికపాటి రామానాయుడు, దావు భైరవలిం గం, దావు శ్రీను పాల్గొన్నారు.

ఎదురుమొండి దీవుల సమగ్రాభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు
- ఈలచెట్లదిబ్బలో గడప గడపకు మన ప్రభుత్వం



బ్రోచర్ అందజేసి పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి

ఈలచెట్లదిబ్బ(నాగాయలంక): ఎదురుమొండి దీవు లకు కృష్ణానదిపై హైలెవల్ వంతెన నిర్మాణంతో ఇక్కడి ప్రజల సమగ్రాభివృద్ధి జరుగుతుందని, ఇం దుకోసం తగిన చర్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి తీసుకుంటున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. రాష్ట్రం లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా ఆ సంక్షేమం లబ్ధి ఎంత మేరకు ప్రజలకు చేరింది? ప్రజలకు పథకాల అందడంలో సమ స్యలు ఏమైనా ఉత్పన్నం అవుతున్నాయా తెలుసుకు నేందుకు నిరంతరం ఎమ్మెల్యేలను గడప గడపకు నడిపిస్తున్నారని చెప్పారు. నాచుగుంట సచివా లయం పరిధిలోని ఈలచెట్లదిబ్బ (దీవి) గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలోని 368 గృహా లకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన నవరత్నాల హామీ లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 99 శాతం అమలు చేశారని చెప్పారు. అన్నివర్గాలకు పథకాలు అందజేస్తూ తమ ప్రభుత్వం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. సర్పంచ్ చెన్ను విజయ, నాగాయలంక జెడ్పీటీసీ మోకా బుచ్చి బాబు, దివి ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వెంకటేశ్వర రావు, మద్ది వెంకట నారాయణ (చిన్నారి), ఎంపీ టీసీ సభ్యులు కొల్లు యానాదిరావు (నాచుగుం ట), మోకా నాగప్రసాద్ (ఎదురుమొండి), పీఏసీ ఎస్ అధ్యక్షుడు తోట సాయిబాబు, ముమ్మారెడ్డి వెం కట సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

రాత్రికి నాచుగుంటలో పల్లె నిద్ర..

కృష్ణానదికి పశ్చిమ దిక్కులో ఉన్న ఈలచెట్లదిబ్బ గ్రామంలో గడప గడప కార్యక్రమం పూర్తయ్యాక ఎమ్మెల్యే రమేష్‌బాబు తన బృందంతో తూర్పు వైపు ఉన్న నాచుగుంట (ఎదురుమొండిదీవి) గ్రామంలో పల్లెనిద్ర చేస్తారు. అనంతరం నాచు గుంట గ్రామంలో గురువారం ఉదయం ఏడు గంట లకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారు.

ప్రతిభకు పురస్కారం

పెడన/మచిలీపట్నం టౌన్: విధులలో ప్రతిభ చూపిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అవార్డులను ప్రదానం చేశారు. మచిలీపట్నం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగ ళవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జాయింట్ కలె క్టర్ అపరాజితసింగ్ చేతుల మీదుగా వీరు అవార్డులు అందుకున్నారు. వీరిని పలువురు అభినందించారు.



జేసీ అపరాజితసింగ్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. ఆశాలత



అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. శృతి



అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. చంద్రశేఖర్



ప్రభుత్వాస్పత్రి ఏడీ పార్థసారథి



స్టాఫ్‌నర్స్ ఎం. రజనీకుమారి



మునిసిపల్ అటెండర్ బి. కిరణ్‌బాబు



సీనియర్ అసిస్టెంట్ సుందరం



పెడన మున్సిపల్ కార్యాలయ మేనేజర్ యోగేశ్వరరావు



ఏడీ బాబూరావు



వీడీఓ సుబ్రహ్మణ్యం

కోడి పందేలపై దాడి: నలుగురి అరెస్ట్

ఉత్తరచిరువోలులంక(మోపిదేవి): ఉత్తర చిరువోలు లంకలో కోడిపందేలపై ఎస్‌ఐ పద్మ ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం దాడి చేశారు. నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఒక కోడిపుంజును, రూ. 3,470 నగదును స్వాధీనం చేసుకున్నారు.

బీమా రంగంలో ఉజ్వల భవిష్యత్తు

గుడివాడ టౌన్: దేశం అవలంబిస్తున్న సరళీకృత ఆర్థిక విధానం వలన బీమారంగంలో యువతకు మంచి భవిష్యత్ ఉంటుందని నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్ కె.శ్రీనాథ్ అన్నారు. స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో బుధవారం ఎం బీఏ విద్యార్థులకు ఆర్థిక పరిస్థితులు, ఉద్యోగ అవకా శాలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. బీమారంగంలో ఎన్నో రకాల పథకాలు, పాలసీలు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులు వీటిపై అవగాహన పెంచుకుని స్వయం ఉపాధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్, కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్, ఎంబీఏ విభాగాధిపతి ఎస్.లక్ష్మీనాథ్ పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవికి రేపు గాజుల అలంకరణ

భావదేవరపల్లి(నాగాయలంక): గ్రామంలోని అన్నపూర్ణాదేవి సమేత కాశీవిశ్వేశ్వ రస్వామి ఆలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని తొలి శుక్రవారం అమ్మ వారికి గాజులతో అలంకరణ ఉత్సవం నిర్వహిస్తామని ఆలయ వ్యవస్థాపక ధర్మ కర్త పూషడపు నిరంజనరావు బుధవారం తెలిపారు. అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, ప్రత్యేక పూజలు, స్వామివారికి అభిషేకాలు జరుగుతాయని చెప్పారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం

గుడివాడ టౌన్: మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ స్టాల్స్‌ను బుధవారం ప్రారంభించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఈ స్టాల్స్‌లో డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో పలు రకాల వస్తువులు, పిండివంటలు, చేనేత వస్త్రాలు, చెక్కబొమ్మలు, మహిళల అవసరాలకు కావలసిన వస్తువులను అమ్మకానికి ఉంచారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమం త్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి మహిళలు ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, చేయూత, ఆసరా వంటి పథకాల ద్వారా మహిళల ఖాతాల్లోకి నగదు జమచేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తులు ఇక్కడ విక్రయిస్తారన్నారు. మెప్మా మేనేజర్ శ్రీధర్, మాదాసు వెంకట లక్ష్మీ కుమారి తదితరులు పాల్గొన్నారు.